## క్లుప్తంగా

### బాడీ బిల్డింగ్ పోటీల్లో మన్సూర్‌కు బంగారు పతకం


మన్సూర్

భీమవరం: తణుకు ఎస్‌సీఐఎం ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ అంతర్ కళాశాల బాడీబిల్డింగ్ పోటీల్లో భీమవరం బీవీ రాజు కళాశాల విద్యార్థి బంగారు పతకం సాధించాడు. ఈ పోటీల్లో 70 కిలోల విభాగంలో బీవీ రాజు కళాశాలలో బి.కామ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న షేక్ మన్సూర్ ప్రతిభ చూపి బంగారు పతకాన్ని సాధించాడని కళాశాల ప్రిన్సిపాల్ ఐఆర్‌కే రాజు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థి మన్సూర్‌ను కళాశాల యాజమాన్యం, సిబ్బంది అభినందించారు.

### కాలభైరవుడికి పూజలు

భీమవరం (ప్రకాశం చౌక్): టూటౌన్‌లోని శ్రీరాంపురంలో వేంచేసియున్న స్వయంభూః శ్రీకాలభైరవ స్వామికి బుధవారం భక్తులు 108 కలశాల పానకంతో అభిషేకం, విశిష్ట పూజలు నిర్వహించారు. శ్రీకాలభైరవ స్వామి ఆవిర్భవించిన మార్గశిర బహుళ అష్టమని, దీనినే కాలభైరవాష్టమిగా పిలుస్తారని ఆలయ అర్చకులు శేషశర్మ చెప్పారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కాళ్ల: ఏలూరుపాడు విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల కారణంగా ఉప కేంద్రం పరిధిలోని గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరుపాడు, జువ్వలపాలెం, ప్రొతాళ్లమెరక, చెరుకుమిల్లి, ఐ.భీమవరం, మందపాడు గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

# ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
- రాయలంలో ఆరోగ్యశ్రీ కార్డుల అందజేత


రాయలంలో ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్


ఆరోగ్యశ్రీ కార్డుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం అర్బన్: రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకానికి పరిమితిని రూ.5 నుంచి 25 లక్షల వరకు పెంచిన నేపథ్యంలో భీమవరం మండలంలోని రాయలం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఆరోగ్య పథకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడారు. ఆరోగ్య శ్రీ పరిమితి రూ.5 లక్షల నుంచి 25 లక్షల వరకు పెంచడంతో సామాన్య, పేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రైవేటు ఆస్పత్రులకు వెళితే కన్సల్టేషన్ ధర రూ.300 నుంచి రూ.500 వరకు ఉంటోందని, అనంతరం వివిధ పరీక్షల పేరుతో వేలకు వేలు ఖర్చవుతున్నాయన్నారు. అంతేకాకుండా పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఎవరికైనా కిడ్నీ, గుండె, ఊపిరితిత్తులు తదితర సమస్యలు తలెత్తితే కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆస్తులు అమ్మి వైద్యం చేయించుకునే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. మహానేత వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకానికి శ్రీకారం చుట్టి ఎవరైనా కార్పొరేట్ వైద్యం చేయించుకోవాలంటే రూ.2 లక్షల వరకు ప్రభుత్వమే చెల్లించేలా చర్యలు తీసుకున్నారన్నారు. అనంతరం వచ్చిన టీడీపీ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.వేల కోట్లు బకాయిలు పెట్టి పథకాన్ని నీరుగార్చారన్నారు. అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పాత బకాయిలను చెల్లించడమే కాక ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షలకు పెంచి పేదలు, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచారన్నారు. మళ్లీ ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించాలనే సదుద్దేశంతో ఈ పరిమితిని రూ.25 లక్షలకు పెంచారన్నారు. అంతేకాకుండా 104 వాహనాలు ద్వారా గ్రామాలకు నాలుగు సార్లు వైద్యులతో వివిధ పరీక్షలు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా రోగులను గుర్తించడం, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం, 108 వాహనాల ద్వారా రోడ్డు ప్రమాదాలు, గర్భిణులకు అత్యవసర సేవలు, డబ్ల్యూహెచ్‌ఓ సర్టిఫైడ్ కలిగిన మందులు అందించడం, ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులను రాష్ట్రంలోనే కాకుండా హైదరాబాద్, బెంగళూర్, చెన్నై వివిధ రాష్ట్రాలకు అనుసంధానం, ఆరోగ్య శ్రీ పరిధిలోకి 3 వేల 500 పైగా వ్యాధులను చేర్చి ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నారన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఎంపీడీవో కె. వెంకటలక్ష్మి, ఉభయ గోదావరి జిల్లాల సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, నాగన్న, పంచదార శ్రీను, చెల్లబోయిన బుజ్జి, పస్తుల రాంబాబు, అడబాల అర్జున రావు, గెద్దాడ వెంకటరత్నం, కండిబోయిన వాసు, కోమటి రాంబాబు, తదితర వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోవాలి

భీమవరం (ప్రకాశం చౌక్): పేదల ఆరోగ్యానికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం భరోసాగా నిలుస్తోందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం భీమవరంలోని బలుసుమూడి రామాలయం వీధిలో ఆరోగ్యశ్రీ కార్డుదారులతో కలెక్టర్ మమేకమై ఆరోగ్యశ్రీ కార్డు ప్రయోజనాలను వారికి క్షుణ్ణంగా వివరించారు. ఇంతకుముందు ఉన్న రూ.5 లక్షల ప్రయోజనాన్ని రూ.25 లక్షలకు ప్రభుత్వం పెంపుదల చేసిన విషయాన్ని కార్డుదారులు గ్రహించాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు పొందిన ప్రతి ఒక్కరూ ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, దీని ద్వారా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు ఏఏ ప్రాంతాల్లో ఉన్నాయో తదితర సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. ప్రతి సచివాలయం పరిధిలోని ఏఎన్ఎంలు, హెల్త్ సెక్రటరీ, మహిళా పోలీస్ ఆరోగ్యశ్రీ, దిశా యాప్‌లను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేయించి వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. పేదవాళ్లకు అనారోగ్యం ఏర్పడితే ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని గ్రహించిన ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం చాలా గొప్ప విషయం అన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుదారులు డిజిటల్ కార్డులను స్వీకరించి కార్డు ప్రయోజనాలపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, వైద్యాధికారిణి ఎస్.కృష్ణదుర్గ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య మిత్రాలు, వలంటీర్లు పాల్గొన్నారు.

### శివారుకూ తాగునీరు అందించడమే లక్ష్యం

కాళ్ల: ఏలూరుపాడులో శివారు ప్రాంతాలకు సైతం తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని గ్రామ సర్పంచ్ భూపతిరాజు వెంకట జగ్గరాజు చెప్పారు. గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా రెండు కిలో మీటర్ల మేర రూ.43.21 లక్షల వ్యయంతో జగనన్న కాలనీ వరకు మంచినీటి సరఫరా పైప్ లైన్ ఆధునికీకరణ పనులకు గ్రామ సర్పంచ్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ సభ్యులు చిన్నాపరుపు రాంబాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. గ్రామాభివృద్ధితో పాటు గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా పైపులైను విస్తరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు, మంతెన రామకృష్ణంరాజు, దాట్ల బాపిరాజు, దాట్ల రామభద్రరాజు, బంద్రెడ్డి ఆది, పడమట సతీష్, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మోగల్లులో వైద్య శిబిరం

పాలకోడేరు: ప్రభుత్వం వైఎస్సార్ క్లినిక్‌ల ద్వారా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు ఎంతో మేలు చేస్తోందని పాలకోడేరు పీహెచ్‌సీ వైద్యాధికారి చినమిల్లి రంగమనాయుడు అన్నారు. మోగల్లులో బుధవారం రామాలయం ఏరియాలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 56 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రోగులు మాట్లాడుతూ ఇంటి ముంగిటకే వచ్చి వైద్యసేవలు అందించడంపై సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. హెల్త్ విజిటర్ అమ్మాజీ ఎంఎల్‌హెచ్ పి.ఇందిర, హెల్త్ అసిస్టెంట్ షేక్ బూరాన్ సాహెబ్, ఏఎన్ఎంలు ధనలక్ష్మి, ఉషారాణి, ఉషాసుందరి అందించారు.

## ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరం

జువ్వలపాలెం చర్చి ప్రారంభోత్సవంలో మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు


మోషేన్‌రాజును సత్కరిస్తున్న గ్రామ, సంఘ పెద్దలు

కాళ్ల: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. బుధవారం జువ్వలపాలెంలో నూతనంగా నిర్మించిన సీబీసీఎన్‌సీ చర్చి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కొయ్యే మోషేన్‌రాజు హాజరయ్యారు. మోషేన్‌రాజు, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు గోకరాజు రామరాజుతో పాటు బి.బెంజిమెన్, కె.శామ్యూల్ రత్నం, డేవిడ్ లివింగ్‌స్టన్, సంఘ పెద్దలు గ్రామ పెద్దల సమక్షంలో నూతన చర్చిని ప్రారంభించారు. అనంతరం క్రైస్తవ గీతాలను ఆలపించారు. చర్చి కమిటీ సభ్యులను, చర్చి నిర్మాణానికి సహకరించిన దాతలను మోషేన్‌రాజు అభినందించారు. మోషేన్‌రాజు, గోకరాజు రామరాజు, దాతలు గోకరాజు రంగబాబు, గోకరాజు వంశీలను సంఘ పెద్దలు సంఘస్తులు ఘనంగా సత్కరించారు. అనంతరం విందు ఏర్పాటు చేశారు. ఉపసర్పంచ్ కటారి లక్ష్మీపతిరాజు, రుద్దరాజు వెంకట రామకృష్ణంరాజు, ఎంపీటీసీ సభ్యులు మీసాల శ్రీను, మండల కో-ఆప్షన్ సభ్యులు గుర్రం బెనహర్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## వైభవంగా తెప్పోత్సవం


భీమవరంలో సుబ్రహ్మణేశ్వరస్వామికి తెప్పోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం శ్రీరాంపురంలో వేంచేసియున్న శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో కొలువైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి షష్ఠి మహోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామివారికి ఘనంగా తెప్పోత్సవం నిర్వహించారు. దేవస్థానం సమీపంలో ఉన్న పంటకాలువలో ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంపై స్వామివారి ఉత్సవ మూర్తులను ఉంచి బాణసంచా కాల్పులతో మేళతాళాలతో కన్నులపండుగగా స్వామివారి తెప్పోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తెప్పోత్సవాన్ని తిలకించారు. దేవస్థానం ఈఓ డి.రామకృష్ణంరాజు, ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.

### రైలు ఢీకొని గొర్రెలు మృతి

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం టౌన్ రైల్వేస్టేషన్ పరిధిలోని నరసింహపురం వద్ద బుధవారం గూడ్స్ రైలు ఢీకొని సుమారు 30 గొర్రెలు మృతిచెందినట్టు సమాచారం. విషయం రైల్వే పోలీసుల దృష్టికి వెళ్లకపోవడంతో కేసు నమోదు చేయలేదు.

### బ్యాడ్ టచ్‌పై అవగాహన

భీమవరం: అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని భీమవరం రూరల్ సీఐ సత్య కిషోర్, దిశ పోలీస్ స్టేషన్ ఎస్సై జయశ్రీ అన్నారు. పట్టణంలోని ఏఆర్‌కేఆర్ హైస్కూల్లో విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు.






## జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

ఆకివీడు: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్వీ ఆనంద కుమార్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, హౌసింగ్ అధికారులు, ఎంపీడీఓతో బుధవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాళ్లకోడులోని జగనన్న కాలనీ, మండలంలోని వివిధ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం వేగంగా జరిగే విధంగా కృషి చేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం పునాదుల్లోనూ, కట్టుబడులు, శ్లాబ్ లెవిల్, ప్లాస్టింగ్ దశల్లో ఉన్నాయన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 497 ఇళ్లు ఆయా దశల్లో ఉండగా, నగర పంచాయతీ పరిధిలో 361 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. వీటిని జనవరి నెలాఖరులోపు పూర్తి చేసే విధంగా లబ్ధిదారుల్ని చైతన్యపరచాలని పీడీ సూచించారు. జనవరి నెలాఖరు నాటికి 858 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ఆయా లబ్ధిదారులతో సచివాలయాల పరిధిలో సమావేశాలు నిర్వహించి వారిలో అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రూ.1.80 లక్షల సహాయంతో పాటు కొంత సొంత సొమ్మును జమ చేసుకుని సొంతింటి కల నెరవేర్చుకునే విధంగా లబ్ధిదారులుండాలని ఆయన వివరించారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ డీఈ పి.శివరామరాజు, ఏఈ భాస్కరరాజు, ఎంపీడీఓ కందుల వాణి, కమిషనర్ జీ.కృష్ణమోహన్, ఏఓ శ్రీకర్, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.







## జగన్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి


27వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


ఉత్తరపాలెంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశం చౌక్): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడె యుగంధర్ అన్నారు. బుధవారం స్థానిక 27వ వార్డులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం వార్డు ఇంచార్జ్ పత్తివాడ రాజేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను అవిష్కరించారు. సభలో ముల్లి నరసింహమూర్తి, రేవూరి గోగురాజు, నల్లం రాంబాబు, గంటా సుందర్ కుమార్, పాలివేలి మంగ, కానబోయిన వెంకటరమణ, కరీముల్లా భాష, పాలపర్తి జోనా, కందికట్ల ఎడ్వర్డ్, జట్ల సత్యనారాయణ, అల్లూరి శ్రీవల్లి, ఓ విజయ దుర్గ, ముద్దుల కరుణాకర్ పాల్గొన్నారు.

**బడుగుల సంక్షేమానికి కృషి**

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్ మాత్రమేనని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గా నాగమల్లేశ్వరరావు అన్నారు. ఉత్తరపాలెం సచివాలయం పరిధిలో బుధవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదల తరపున పెత్తందార్లతో యుద్ధం చేస్తున్నందుకు..., జగనన్న వచ్చాక ప్రతి పేదవాడు తలెత్తుకుని బతుకుతున్నందుకు..., దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నందుకు..., ఈ నాలుగున్నర ఏళ్లలో జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పేందుకు..., 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి, మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే ×వై ఏపీ నీడ్స్ జగన్¥ అన్నారు. ఉత్తరపాలెం సచివాలయం పరిధిలో సుమారు రూ.20 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. అనంతరం సచివాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, మండల కన్వీనర్ కడలి ధర్మారావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొలగాని సత్యనారాయణ, గూడూరి ఓంకార్, కొడే వరలక్ష్మి, వేగేశ్న వర్మరాజు, కోడే అప్పారావు, వీరవల్లి శ్రీనివాస్, బోనం పరమేశ్వరరావు పాల్గొన్నారు.

### సాహిత్య రంగానికి చిలకమర్తి విశేష కృషి

వీరవాసరం: రాజమహేంద్రవరంలో జరగనున్న రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభల సన్నాహక కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఎంఆర్‌కే జెడ్పీ హైస్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిలకమర్తి లక్ష్మి నరసింహం వంశస్తులు తెలుగు పండితులు చిలకమర్తి సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడారు. తెలుగు భాష విశిష్టతను, చిలకమర్తి వారి గొప్పతనాన్ని, ప్రాచీన కవులు తెలుగుభాష అభివృద్ధికి చేసిన కృషిని విద్యార్థులకు, సభికులకు తెలియజేశారు. చిలకమర్తి సుబ్రహ్మణ్యశాస్త్రిని సత్కరించారు. ఉపాధ్యాయులు పంపన సాయిబాబు, కుసుమే ఆనందరావు, చిలుకూరి ఫణికుమార్, సుబ్రహ్మణ్యం, భానుకుమారి, అడ్డాల కృష్ణ, నరసింహారావు, లక్ష్మీ పార్వతి పాల్గొన్నారు.







